31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం 25 జూన్ 2026 పేజీలు : 8

## అంజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు 1లక్ష విరాళం



**చురకలు విలేకరి, మల్యాల, జూన్ 24 :** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు భక్తుడు శ్రీ రంగ ధ్రువన్ పొన్నాల, కూకట్పల్లి వాస్తవ్యులు, రూ. 1,00,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారిఎస్, అంజనా రెడ్డికి విరాళ చెక్కును అందజేశారు. స్వామివారి అనుగ్రహంతో కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ నిత్యాన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందించినట్లు రంగ ధ్రువన్ పొన్నాల తెలిపారు. ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు నిత్యం అన్నప్రసాదం అందించే కార్యక్రమంలో భక్తుల సహకారం ఎంతో కీలకమని ఈఓ ఎస్. అంజనారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతకు కృతజ్ఞతలు తెలియజేసి, స్వామివారి ప్రసాదం, ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ సునీల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ ఉన్నారు.

# ప్రజా భద్రత, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

**-రెనోవేషన్ చేసిన మెట్ పల్లి సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ**









చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 24 : నేరాల నియంత్రణ, ప్రజా భద్రత, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించిన మెట్ పల్లి సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కల్పించిన సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను ఎస్పీ పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యాలయ పరిసరాల పరిశుభ్రత,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై సూచనలు చేశారు. పోలీస్ కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు, సిబ్బందికి అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.క్ష ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని సి.ఐకి సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని, అదేవిధంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, సిఐలు సురేష్ బాబు, లక్ష్మి నారాయణ, డిసిఆర్బి ఎస్ఐ ప్రదీ ప్, ఎస్సైలు కిరణ్ కుమార్, అనిల్, చిరంజీవి, నవీన్, గంగాధర్, రాజునాయక్, రవికిరణ్, శ్రీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తాం

**◆జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 24 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ వివరాలను సమగ్రంగా వివరించారు.ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారంలు ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా సమర్పించవచ్చునన్నారు. వివరాల పరిశీలన తర్వాత, ఎస్ఐఆర్ కి సంబంధించి, జూలై 31 వ తేదీన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ జాబితాను ప్రచురిస్తామని చెప్పారు.డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌లో ఓటరు పేరు లేకపోతే తగిన ఆధారాలతో సంబంధిత ఫామ్ లను నింపి, ధ్రువీకరణ తో ఈఆర్ఓ లను సంప్రదించవచ్చునని చెప్పారు.ఫాం 6,7,8ల గురించి వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు సంబంధించి ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరుపున బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఎ)లను నియమించాలని తెలిపారు.అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా, పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. ఎప్పటికప్పుడు బిఎల్ఓ లు, బిఎల్ఎ ల తో సమావేశం నిర్వహించాలని తెలిపారు.ఎస్ఐఆర్ నిర్వహణలో బిఎల్ఎలు తమ వంతు సహకారం అందించాలని చెప్పారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓలు దేవీదాస్, మోహన్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### బంగారంపై వ్యామోహమే

# ఆకాశాన్నంటే ధరలకు కారణం

**◆స్టేటస్ కోసమే బంగారం లేకుంటే అది పసుపులోహమే**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 24 :** బంగారంపై మనలో పెరుగుతున్న వ్యామోహమేనేడు బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నా యనడంలో ఎలాంటి సందేహంలేదు. సమాజం లో బంగారానికి ఉన్న విలువ మనుషులకు లేదన్నది జగమెరిగిన సత్యం.బంగారం అనే వస్తువు సంస్కృతికి మూలమైన శుద్ధత, తేజస్సు ప్రతీకైన గుణం కలిగిన ఆధ్యాత్మికతకు సంబంధించింది, ప్రస్తుతం అది భౌతిక ప్రదర్శనగా మారిపోయి డెడ్ క్యాపిటల్ గా ఏటా 900 టన్నుల దిగుమతి అవుతూ రూపాయి విలువను దెబ్బతీసి జిడిపి కి ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. 10తులాల బంగారం అంటే 15 లక్షల విలు వ,ఒకచిన్నపరిశ్రమపెట్టి పలు వురికి ఉపాధి కల్పించవచ్చు. ఈ పెట్టుబడి బంగారంపై పెడితే ఉపాధి, ఉత్పత్తి శూన్యం. 60 లక్షల మందికి బంగారం ఉపాధి ఇచ్చినా,కంసాలికళ కూలీగా మారింది. డిజిటల్ గోల్డ్ వైపు మళ్లితే దిగుమతి

2లో

## మండల కేంద్రంలో గ్రామ సమైక్య సంఘ భవన భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 24 :** గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ సమైక్య సంఘం భవన భూమి పూజ గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నరసయ్య గౌడ్ చేతుల మీదుగా నిర్వహించారు.సర్పంచ్ పద్మ మాట్లాడుతూ భవనానికి సహకరించిన రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుసేని కృతజ్ఞతలు తెలిపారు, మొదటి విడతగా ఐదు భవనాలకు మంజూరు చేసినందుకు గాను రెండో విడత నాలుగు భవనాలకు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,మహిళా సంఘాలను బలోపితం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో వార్డు సభ్యులు, దేవసాని కృష్ణ, సాదా బేగం, నరేష్, వరలక్ష్మి సీసీలు,బాబు, సురేందర్, మహిళ సంఘ అధ్యక్షులు, సిఏలు, సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్,జూన్ 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశం పెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిఎం విజయ్ అన్నారు. బుధవారం రాయికల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించే సేవలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిఎం విజయ్, జగిత్యాల ఆరోగ్య మిత్ర టీం లీడర్ బోనగిరి సురేష్ లు పథకం ద్వారా అందించే సేవలపై ఆసుపత్రిలో సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్ ఏబీపీఎం జేఏవై ద్వారా మంజూరైన డయాలసిస్ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టీం లీడర్ బి సురేష్ కుమార్,ఆరోగ్య మిత్ర మామిడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జయంతి, గంగావతరణ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 24 :** గాయత్రి జ్ఞాన మందిరం జగిత్యాల లో బుధవారం గాయత్రి జయంతి, భగీరథుడు గంగను దివి నుండి భువికి తెచ్చిన రోజు సందర్భంగా గాయత్రి జ్ఞాన మందిర్ లో వరుణ దేవునికి వానలు కురవాలని గాయత్రి హోమం వరుణ దేవునికి ప్రత్యేక ఆహుతులు ఇవ్వడం జరిగింది. గురూజీ కాసం అశోక్ గుప్తా, కొమురవేల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో భక్తులకు వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం అన్నదానం గావించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, పోచమల్ల సంపత్, మంచి గంగారం పోరండ్ల గడ్డమీది గంగాధర్ కనపర్తి నాగభూషణం, గాడి పెల్లి నాగేశ్వరరావు, మండలూజు భాస్కర్, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు హజ్రత్ ఇమాం హుస్సేన్ త్యాగం ప్రేరణ కావాలి

'మొహర్రం' ఒక ప్రత్యేక ప్రాముఖ్యత కలిగినటువంటి మాసం. ఇస్లామ్ ధర్మంలో దీనికొక ప్రత్యేకత ఉంది. ఇస్లామీ క్యాలండరు ప్రకారం ఇది ముస్లిమ్ జగత్తుకు నూతన సంవత్సరం. ముహర్రం మాసంతోనే ఇస్లామీయ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. పూర్వచరిత్రలో కూడా దీనికి ప్రత్యేక ప్రాముఖ్యం ఉండింది. ఇస్లామ్ కు పూర్వం అప్పటి సమాజంలో కూడా 'ముహర్రం' నుండే కొత్తసంవత్సరం ప్రారంభమయ్యేది. ముహమ్మద్ ప్రవక్త(స) ముహర్రం మాసాన్ని అల్లాహ్ నెల అని అభివర్ణించారు. రమజాన్ రోజాల (ఉపవాసాలు) తరువాత అత్యంత శుభప్రదమైన రోజా ఆషూరా రోజానే. అంటే ముహర్రం పదవ తేదీన పాటించబడే రోజా అన్నమాట. రమజాన్ రోజులు విధిగా (ఫర్జ్ గా) నిర్ణయించబడక పూర్వం ఆషూరా రోజాయే ఫర్జ్ రోజు గా ఉండేది. కాని రమజాన్ రోజాలు విధిగా నిర్ణయించబడిన తరువాత ఆషూరా రోజా సఫిల్ గా మారిపోయింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ప్రకారం, ఒకసారి ప్రవక్త మహనీయులు మదీనాకు వెళ్ళారు. ఆరోజు అక్కడి యూదులు రోజా పాటిస్తున్నారు. అది ముహర్రం పదవ తేదీ వారిని ప్రవక్త అడిగారు. ఏమిటి ఈరోజు విశేషం?' అని దానికి వారు, ఇది చాలా గొప్పరోజు. ఈ రోజే అల్లాహ్ మూసా ప్రవక్త(అ)ను, ఆయన జాతిని ఫెరొన్ బారినుండి రక్షించాడు. ఫిరౌన్ ను, అతడి సైన్యాన్ని సముద్రంలో ముంచేశాడు. అప్పుడు మూసా ప్రవక్త, దైవానికి కృతజ్ఞతగా రోజా పాటించారు. కనుక మేముకూడా. ఆయన అనుసరణలో ఈరోజు రోజు పాటిస్తాము' అని చెప్పారు. అప్పుడు ప్రవక్తమహనీయులు, మూసా ప్రవక్త అనుసరణలో రోజా పాటించడానికి మీకంటే మేమే ఎక్కువ హక్కుదారులం అని చెప్పి, తమ అనుచరులకు, రోజా పాటించమని ఉపదేశించారు. ఆషూరా రోజా కేవలం యూదులే కాదు, క్రైస్తవులు కూడా పాటించేవారు. ఈ ఇదువర్గాలూ ముహర్రం పదవ తేదీన మాత్రమే రోజా పాటించేవి. కాని ప్రవక్తవారు, మీరు రెండురోజులు పాటించమని తన సహచరులకు బోధించారు. అంటే ముహర్రం మాసం 9,10 కాని, లేక 10,11 కాని రెండు రోజులు రోజాలను పాటించాలి. కాకతాళీయంగా 'కర్బలా" సంఘటన కూడా ఇదే రోజున జరగడం వల్ల దీని ప్రాముఖ్యత మరింతగా పెరిగిపోయింది. అంత మాత్రాన ముహర్రం మాసమంతా విషాద దినాలుగా పరిగణించడం, ఎలాంటి శుభకార్యాలూ నిర్వహించక పోవడం సరికాదు. ఎందుకంటే సత్యంకోసం, న్యాయం కోసం, ధర్మంకోసం, హక్కులకోసం, ఇస్లామీయ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హజ్రత్ ఇమామ్ హుసైన్ (ర) అమరగతి పొందారు. ధర్మయుద్ధంలో అమరుడుకావడం మానవ సహజ భావోద్రేకాల పరంగా బాధాకరం కావచ్చునేమోగాని, విషాదం ఎంతమాత్రం కాదు. ముహమ్మద్ ప్రవక్త (స) నిర్యాణం తరువాత తొలి నలుగురు ఖలీఫాలు: సారధ్యంలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ జనరం జకమైన ప్రజాస్వామ్య పాలన పరిఢవిల్లింది. ఇస్లామీయ ప్రజాస్వా మ్యంలో మొట్టమొదటి సూత్రం, దేశం దైవానిది, దేశవాసులు ఆయన పాలితులు', అంతేకాని పాలకులు ప్రజలకు ప్రభువులు ఎంతమాత్రం కాదు. ఇస్లామీయ రాజ్యానికి దైవభీతి, సచ్ఛీలత, జవాబుదారీతనం ప్రాణం లాంటివి. పాలకులు ఈ సుగుణాలకు ప్రతిరూపంగా, ఆదర్శంగా ఉ దేవారు అధికారులు, న్యాయమూర్తులు, సేనాపతులు, అన్నిశాఖల అధికారులు ఎంతో నిజాయితీ పరులుగా, న్యాయ ప్రేమికులుగా ఉండేవారు. అనుక్షణం దైవానికి భయపడుతూ, ప్రజాసేవలో ఎలాంటి లోటు రాకుండా జాగ్రత్తపడేవారు. ప్రజలకు సమాధానం చెప్పుకునే విషయంలో కూడా వారు, 'ఎప్పుడైనా, ఎక్కడైనా తాము ప్రజలకు జవాబుదారులు మని భావించేవారు. ప్రతిరోజూ సమాజుల సమయంలో ప్రజల్ని కలుసుకొని, వారి అవసరాలు తీర్చేవారు. అవసరమైన సూచనలు, హితవులు చేసేవారు. కాని ఖలీఫాల తదనంతర కాలంలో పరిస్థితులు మారిపోయాయి.. దైవభీతి, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య భావనలకు భంగం ఏర్పడింది.యజీద్ రాచరికం రూపంలో పురుడు పోసుకున్న దుష్పరిణామాలు ఇస్లామీయ ప్రజాస్వామ్య భావనను, ఆ సూత్రాలను తుంగలో తొక్కాయి. ఈవిధంగా కుటుంబ పాలన, చక్రవర్తుల పరంపర ప్రారంభమైంది. ఈ దురదృష్టకర పరిణామాల కారణంగా ముస్లిం సమాజం నేటి వరకూ ఇస్లామీయ ప్రజాస్వామ్య స్ఫూర్తికి దూరంగానే ఉండిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇస్లామీయ ప్రజాస్వామ్య పరిరక్షణకు హజ్రత్ ఇమామ్ హుసైన్ (ర) కంకణ బద్ధులయ్యారు. లక్ష్యసాధన కోసం ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోడానికి సిద్ధపడ్డారు. విలువల పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా వెనుకాడలేదు. ప్రజాకంటకమైన రాచరిక వ్యవస్థను ఎదుర్కొన్న క్రమంలో సంభవించిన పరిణామ ఫలితాలు ఈనాడు. మనముందున్నాయి. ఇమామ్ హుసైన్ ఇంతటి ప్రమాదాన్ని కూడా లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి, ఇస్లామీయ ప్రజాస్వామ్య సంక్షేమరాజ్యాన్ని, దాని ప్రత్యేకతల్ని కాపాడుకోడానికి 'కర్బలా' సాక్షిగా ఒకవిశ్వాసి పోషించవలసిన పాత్రను ఆచరణాత్మకంగా నిరూపించారు. అందుకే ఆమహనీయుడు అమరుడై దాదాపు వేయిన్నర సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ కోట్లాదిమంది ప్రజలకు, ప్రజాస్వామ్య ప్రియులకు ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అందుకే ప్రతియేటా 'మొహర్రం' పదవ తేదీన (యౌమె ఆషూరా) ఆయనగారి త్యాగాన్ని స్మరించుకుంటారు. ఈ నేపథ్యంలో చూసినప్పుడు హజ్రత్ ఇమామ్ హుసైన్ (ర) అమరత్వం ఆషామాషీ మరణంకాదు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ధర్మసంస్థాపన, దైవప్రసన్నతే ధ్యేయంగా సాగిన సమరంలో పొందిన వీరమరణం. అందుకని ఆయన ఏ లక్ష్యం కోసం, ఏ ధ్యేయం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరుడయ్యారో మనం దాన్నుండి స్ఫూర్తిని పొందాలి. సమాజంలో ప్రబలినప్పుడు, ఉన్మాదం జడలు విప్పినప్పుడు, విలువల హననం పోరాడి జరుగుతున్నప్పుడు, ప్రజాస్వామ్య వ్యవస్థ బీటలు వారుతున్నప్పుడు సమాజ శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్య ప్రియులు, న్యాయ ప్రేమికులు, పౌరసమాజం తక్షణం స్పందించాలి. న్యాయంకోసం, ధర్మం కోసం, మానవీయ విలువల -కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పరిధిలో శక్తివంచన లేకుండా. పోరాడాలి. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ప్రస్తుత తరుణంలో దాన్ని కాపాడుకోడానికి ప్రతి ఒక్కరూ నడుం గించాలి. విలువలప్రేమికులందరూ ఒక్కటిగా ముందుకు కదలాలి. దానికి ఇమామ్ స్ఫూర్తి ప్రేరణ కావాలి.

**రేపు 10వ ముహర్రం యౌమే ఆషూరా సందర్భంగా ప్రత్యేక వ్యాసం**

**ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్**

**మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ అధ్యక్షుడు కరీంనగర్ ఉమ్మడి జిల్లా**



# బంగారంపై వ్యామోహమే ...

**మొదటి పేజీ తరువాయి...**

తగ్గుతుంది.ఒక ఉంగరం కోసం 20 టన్నుల మట్టి తవ్వకం, సైనైడ్కాలుష్యం. భూమాతను పూజిస్తూ గుండె తొలవడం ధర్మ విరుద్ధం.సినిమాలు, సీరియల్స్, యాడ్స్ 'పెళ్లి, పేరుతో బంగారాన్ని ప్రచారంచేసి బ్రెయిన్ వాష్ చేశాయి.గాలి,నీరు,ఆహారంలేకుండా బ్రతకలేం. కాని బంగారం లేకుండా హాయిగా బ్రతకొచ్చు. అయినా దానికే మొదటి ప్రాధాన్యత నిస్తున్నారు. 1,50,000 దాటినా డిమాండ్ పెరగడం హేతుబద్ధం కాదు.ఇది అవసరం కాదు, స్టేటస్ ప్రదర్శన. బంగారం లాంటి మొగుడు పోయి బంగారమే కావాలనే పరిస్థితి వచ్చింది.మనుషులకన్నావస్తువుల కు విలువ ఇస్తున్నాం.కట్నం అనేది అమ్మాయి భద్రతకోసంకాదు, కుటుంబ పరువుకోసంగా మారింది. ఇది ఆర్థికనిర్ణయంకాదు, బంధువుల మెప్పుకోసం పోటీఏర్పడింది. హరారీ చెప్పినట్టు బంగారం విలువ మనం కల్పించిందే. అందరూ నమ్మడం మానేస్తే అది కేవలం పసుపు లోహమే,బంగారం తృష్ణకు రూపం. ఉన్నవాడికి పోతుందనే భయం, లేనివాడికి కావాలనే దుఃఖం, స్టేటస్ మెడలోకాదు,మెదడులోఉండాలి. సృష్టిలో విలువైన వెలకట్టలేని గాలి, నీరు, ప్రేమ ఉచితంగా దొరికినా వాటిని గుర్తించని పరిస్థితి.మానవ నైజం మారాలి, బంగారం పై వ్యామోహంతగ్గాలి,అప్పుడే బంగారం ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉంటుంది.

## జూలపల్లిలో వేర్వేరుగా పెద్దమ్మ తల్లి బోనాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 24 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు వేర్వేరుగా మంగళవారం నిర్వహించారు. జూలపల్లి గ్రామంలో పడమటి వాడలో ఒక పెద్దమ్మ గుడి ఉండగా మరొకటి తూర్పు వాడలో పెద్దమ్మ తల్లి గుడి ఉంది. గ్రామంలోని 300 మంది ముదిరాజులు వేర్వేరుగా రెండు దేవాలయాలను ఏర్పాటు చేసుకున్నారు. వర్షాకాలం ప్రారంభంలో ప్రతి సంవత్సరం ముదిరాజులు పెద్దమ్మ బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం ఉదయం గ్రామంలో జోగు తిరిగి బియ్యాన్ని సేకరించి ఆ బియ్యాన్ని పెద్దమ్మ తల్లులకు బోనం పెట్టి మొక్కులు మొక్కుకున్నారు. అనంతరం గ్రామంలోని ముదిరాజ్ మహిళలు తమ తమ ఇండ్ల నుండి డప్పు చప్పుళ్ల మధ్య భాజ భజన్ లీల మధ్య బోనాలను నెత్తిపై పెట్టుకుని ఊరేగింపు గా వెళ్లారు. అనంతరం పెద్దమ్మ తల్లులకు సమర్పించారు. ఈ సందర్భంగా పంటలు పండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవార్ల వద్ద వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యల ఊబిలో ప్రభుత్వ పాఠశాలలు

**-శిథిల భవనాలు.. అసంపూర్తి పనులు.. కనీస వసతుల కొరత**




**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 24 :** కోరుట్ల పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు అనేక మౌలిక సదుపాయాల సమస్యలతో సతమతమవుతున్నాయి.శిథిలావస్థకు చేరిన భవనాలు, మధ్యలోనే నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణాలు, మరుగుదొడ్లు,వంటశాలల కొరత, తాగునీటి సమస్యలు విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి.ప్రభుత్వం విద్యార్థుల చేరికలను పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ, పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వెనుకంజ వేస్తున్నారు.

**ఖాజీపురా ఉర్దూ మీడియం పాఠశాలలో సమస్యల పరంపర**

ఖాజీపురా ఉర్దూ మీడియం పాఠశాలలో 129 మంది విద్యార్థులు చదువుతున్నారు.పలు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో పాటు, నిర్మాణంలో ఉన్న రెండు అదనపు తరగతి గదుల పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.వంటశాల లేకపోవడంతో మధ్యాహ్న భోజనాన్ని ఆరుబయటే తయారు చేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నది తీరంలో ఉండటం వల్ల విద్యార్థుల భద్రతపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**అసంపూర్తి తరగతి గదులు, మరుగుదొడ్లు**

జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో సుమారు 620 మంది విద్యార్థులు ఉండగా, మరో ఏడు తరగతి గదుల అవసరం ఉంది. జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ జామే మస్జిద్ పాఠశాలలో క్రీడా మైదానం,తాగునీటి సౌకర్యాలు సరిపడా లేవు.వంటశాల నిర్మాణం కూడా మధ్యలోనే ఆగిపోయింది.పలు పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు స్లాబ్ దశలోనే నిలిచిపోయాయి. పాత మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో మరుగుదొడ్ల తలుపులు విరిగిపోవడం, పరిశుభ్రత లేకపోవడం, చేతులు కడుక్కోవడానికి నీటి సదుపాయం లేకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి.

**శిథిల భవనాల్లోనే బోధన**

మండలంలోని పలు పాఠశాల భవనాలు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయి.తరగతి గదుల స్లాబ్‌ల నుంచి పెచ్చులు ఊడిపడుతుండగా, కొన్ని చోట్ల గోడలు కూడా దెబ్బతిన్నాయి.దీంతో విద్యార్థుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో తక్షణ మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**రక్షణ లేకుండా పాఠశాలలు**

పట్టణం, మండలంలోని అనేక పాఠశాలలకు ప్రహరీ గోడలు,గేట్లు లేకపోవడంతో అవి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయి.పశువులు,గొర్రెలు పాఠశాల ఆవరణల్లో సంచరిస్తుండటంతో పరిశుభ్రత దెబ్బతింటోంది.

**బిల్లులు విడుదల చేయాలి**

**మహమ్మద్ హమీద్, సోషల్ వర్కర్ (కోరుట్ల)**



మాట్లాడుతూ అమ్మబడి కమిటీల ద్వారా మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారని తెలిపారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి పాఠశాలల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**సౌకర్యాల కల్పనకు చర్యలు**

**ఎంఈఓ జి. నరేశం**

మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టాయిలెట్ల నిర్మాణం, పరిశుభ్రత, తలుపుల ఏర్పాటు, అదనపు తరగతి గదుల నిర్మాణం వంటి అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని చెప్పారు.



# పగడ్బందిగా ఇంటింట ఎస్ఐఆర్ సర్వే నిర్వహించాలి

**- ఇబ్రహింపట్నంలో బిఎల్ఓ కిట్లు పంపిణీలో**

**- ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (24) :** పగడ్బందిగా ఇంటింట ఎస్ఐఆర్ సర్వే నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు. బుధవారం అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ కిట్ బ్యాగ్ లను అందచేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింట ఎస్ఐఆర్ సర్వే గురువారం నుండి ప్రారంభం అయ్యి జులై 24 వరకు సర్వే ఉంటుదన్నారు. 37 మంది ఎస్ఐఆర్ సర్వేకు సంబందించిన బిఎల్ఓ కిట్టు,బ్యాగులను మండలంలో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు అందించి గ్రామలలో పగడ్బందిగా సర్వే నిర్వహించాలనీ, సర్వే గ్రామలలని ప్రజలు సంహరించాలని తహశీల్దార్ కోరారు. ఈకార్యక్రమంలో సిబ్బంది,బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మకు బోనాలు

**- గోదుర్ లో అమ్మవారి విగ్రహం, బోనాల ఉరేగింపు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామంలో ముదిరాజ్ కులస్థుల అధ్వర్యంలో బుధవారం పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవం నిర్వహించారు.గోదుర్ శివారులో ఇటివల నుతన అలాయం నిర్మాణం సందర్భంగా మహిళలు అదిక సంఖ్యలో బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు,శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా అమ్మవారి విగ్రం,బోనలను ఉరేగింపు చెస్తు ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సంవృద్దిగ కురవలని,ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి కి మెక్కులు చెల్లించారు.ఈకార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ కులస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు డ్రక్స్‌కు బానిస కావద్దు

**-విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (24) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మౌడల్‌స్కూల్‌లో విద్యార్థులకు ఇబ్రహింపట్నం ఎస్ఐ నవిన్ కుమార్ సుచన మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రక్స్, చెడువ.యసానాలు,చెడ్డువ్యక్తులతో స్నెహం,సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.గంజాయి విక్రయం చెస్తె 1908,సెబర్ నెరల బాధితులు 1930 టోల్ ప్రికి కాల్ చెయసయలని విద్యార్థులు సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.డయల్ 100 తదితర అంశల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మౌడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత,హెడ్ కానిస్టేబుల్ హడెల్లు,కానిస్టేబుల్‌లు మహేంధర్,చైతన్య,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌రావుపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్,24 :** కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన ఎంపీడీవో,అవసరమైన మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. డ్రైనేజీ చివరి భాగంలో నీటి నిల్వలు లేకుండా ఉండేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సరికెల్లా లతిక నరేష్, పంచాయతీ కార్యదర్శి నరసారెడ్డి,వార్డు సభ్యుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థంభంపల్లి పాఠశాలలో అక్షరాభ్యాసం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం చిన్నారి విద్యార్తిని విద్యార్థులకు అక్షరా భ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ భూపెల్లిరాజయ్య మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల నమోదు శాతం పెరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు.బడిఈడు పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ బడుల్లోనే జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య దాదాపు60కి చేరినట్లు పాఠశాల ఎచ్ఎం గుగ్గిళ్ల రవీందర్ తెలిపారు.సరస్వతిమాత చిత్రపటం ముందు పూజలు నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థినీవిద్యార్థులకుఅక్షరాబ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాగండ్లగంగయ్య,ఎఎపి ఛైర్పర్సన్ బంద్ర మౌనిక,ఉపాధ్యాయులు రాజేశ్వరి,కల్పన ప్రీప్రైమరీ సిబ్బంది సంధ్య, మమత అంగన్వాడీ టీచర్ పరమేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 24 :** ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారే అన్ని రంగాల్లో ముందుంటారని పిఆర్టియూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కోరుట్లలో పనిచేస్తూ ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న చీట్నేని కృష్ణ మోహన్‌రావు స్కూల్ అసిస్టెంట్ సోషల్ సన్మాన మహోత్స వానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కార్పొరేట్ స్థాయిలో ఉన్నాయని,ప్రభుత్వ పాఠశాల లో కార్పొరేట్ స్థాయి విద్య అందు తుందని,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలకు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ రావు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని వారన్నారు. అనంతరం కృష్ణమోహన్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, పిఆర్టియూ టిఎస్ మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్,జక్కుల నవీన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడు అసద్ భాయ్ కన్నుమూత



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్,24 :** కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తబ్లీఘ్ జమాత్ ముఖ్య సభ్యుడు అసద్ భాయ్ బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే కోరుట్ల పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. హోటల్ చున్ను భాయ్ కుమారుడిగా అందరికీ సుపరిచితులైన అసద్ భాయ్ ప్రజా సేవనే ధ్యేయంగా చేసుకుని పేదలు, రైతులు,యువత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా సమయంతో సంబంధం లేకుండా ముందుండి సహాయం చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆయన మరణంపై రాష్ట్ర వెల్మ అసోసియేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు,కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అసద్ భాయ్ కాంగ్రెస్ పార్టీకి కోరుట్ల పట్టణానికి తీరని లోటని పేర్కొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రైతులకు,ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి సేవలందించిన అసద్ భాయ్ యువతకు మార్గదర్శకుడిగా అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచే నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మరణం కోరుట్ల పట్టణానికే కాకుండా సమాజానికే తీరని లోటని పలువురు పట్టణవాసులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, పట్టణ ప్రజలు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్ అల్లాహ్ మరహూమ్ అసద్ భాయ్ పాపాలను క్షమించి, జన్నతుల్ ఫిర్దౌస్‌లో ఉన్నత స్థానాన్ని ప్రసాదించుగాక. వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే శక్తి, సహనాన్ని కల్పించుగాక అని తెలంగాణ రాష్ట్ర వెల్మ అసోసియేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఇతర నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# కలెక్టరేట్ అధికారులు స్వయంగా విచారణకు రావాల్సిందే

**-ఎవరినో పంపి చేతులు దులుపుకుంటే కుదరదు**

**-చట్టాలు, కమీషన్ అంటే గౌరవం లేదా....?**

**-ఆగ్రహించిన సమాచార కమిషన్ పి.వి.శ్రీనివాస్ రావు**

**-లక్ష రూపాయల పరిహారం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్న ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి**




**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 24 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ అధికారులు బుధవారం తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ హైదరాబాద్ లో జరిగిన కేసుల విచారణకు హాజరు కాకుండా డిపివో కార్యాలయ సిబ్బందిని పంపడం పట్ల కమీషన్ పి.వి.శ్రీనివాస్ రావు తీవ్రంగా ఆగ్రహించారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ నుండి ఎవరికైతే నోటీసులు జారీ చేశామో వారే స్వయంగా కేసుల విచారణకు హాజరు కావాలని బుధవారం సమాచార కమీషన్ పి.వి.శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ అధికారులకు నోటీసులు పంపిస్తే జిల్లా పంచాయతీ అధికారులు హాజరు కావడం పట్ల ఆయన తీవ్రంగా మండి పడ్డారు. చట్టాలు, కమీషన్ లు, ధర్మాసనాలు అంటే జగిత్యాల జిల్లా కలెక్టరేట్ అధికారులకు గౌరవం లేదా అని ఆయన కోపగించారు. చట్టాలను, కమీషన్ లను, ధర్మాసనాలను, తీర్పులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన తెలిపారు. అలా గౌరవించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టరేట్ అధికారులు సైతం స్వయంగా విచారణకు రావాల్సిందేనని, ఎవరినో పంపి చేతులు దులుపుకుంటే కుదరదు అని ఆయన తేల్చి చెప్పారు. ప్రజలు, ఆర్టీఐ కార్యకర్తలు చట్ట బద్దంగా అడిగిన సమాచారాన్ని నిర్ణీత గడువు లోపల దరఖాస్తుదారులకు అందజే యాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే చట్టానికి లోబడి శిక్షలు అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. సామాజిక కార్యకర్త, సీనియర్ ఉద్యమ నాయకులు చుక్క గంగారెడ్డి కి సంబందించిన నాలుగు కేసులను ఆయన బుధవారం క్షుణ్ణంగా విచారించారు. అందులో అధికారులు చేసిన పొరపాట్లను ఆయన ఎత్తి చూపారు. హాజరైన డిపివో కార్యాలయ ప్రజా సమాచార అధికారులకు చీవాట్లు పెట్టారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజా సమాచార అధికారులు ఈ కేసుల విచారణకు రావాల్సిందేనని ఆదేశించారు. గత విచారణకు అధికారులు ఎవరు కూడా హాజరు కాకపోవడం పట్ల చర్యలు తప్పవని ఆయన మరోమారు హెచ్చరించారు. కాగా పలుమార్లు కేసు వాయిదాలకు హాజరైన ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి ఈ నాలుగు కేసుల్లో అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞాపన పత్రం అందజేశారు. తనకు చట్టబద్ధంగా ఒక్కొక్క కేసులో రూ.25,000 చొప్పున నాలుగు కేసులకు కలిపి మొత్తం రూ.1,00,000 ( ఒక లక్ష రూపాయల) పరిహారం బాధ్యులైన అధికారుల నుండి చట్టబద్ధంగా ఇప్పించాలని చుక్క గంగారెడ్డి బుధవారం సమాచార కమీషన్ కు దరఖాస్తు చేసుకున్నారు. తాను కోరిన పూర్తి సమాచారం ఇప్పించడంతో పాటు సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ 19 (8) బి , 20 (1) ల ప్రకారం సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం, ఉద్దేశ్య పూర్వక వైఖరి అవలంభించిన ప్రజా సమాచార, అప్పీలేట్ అధికారులపై చర్యలు తీసుకొని రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని చుక్క గంగారెడ్డి సమాచార కమీషన్ ను కోరారు.

## విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

**-విద్యాభివృద్ధికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ,కోమటి కొండాపూర్,ఎర్దండి,కోజన్ కొత్తూరు గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు ఇతర విద్యా సామగ్రిని మొత్తం 105 విద్యార్థులకు ఫ్రెండ్ చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో అందచేశారు. ప్రతి పేద విద్యార్థికి విద్య భారం కాకూడదు అనే లక్ష్యంతో 2014లో స్థాపించబడిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ గత 12ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సేవలందిస్తు ,2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అనేక సేవకార్యక్రమాలు చేపడుతున్నట్టు ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దశ గౌడ్,వెంకన్న ,శ్రీనివాస్,గంగాధర్,రాంప్రసాద్, సన్నీ,గాను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విలీనం ముద్దు - ఎన్నికలు వద్దు

**-అపాయింట్‌మెంట్ తేదీ వెంటనే ప్రకటించాలి : ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 24 :** విలీనం ముద్దు -ఎన్నికలు వద్దు, అపాయింట్‌మెంట్ తేదీ వెంటనే ప్రకటించాలి అనే నినాదంతో ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం బుధవారం కోరుట్ల డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపోను సందర్శించిన డీవై ఆర్ఎం,డీఎం సమక్షంలో ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ సభ్యులను పరిచయం చేశారు. కమిటీలో డిపో కార్యదర్శిగా ఎన్. సజ్జ, డిపో అధ్యక్షుడిగా జి.ఎల్.మూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టి.వి.నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా అబ్దుల్ వజ్జు,జాయింట్ సెక్రటరీగా ఆర్.గంగాధర్,కన్వీనర్‌గా ఎం.రమేష్‌లను నియమించినట్లు తెలిపారు. మిగతా పూర్తి కమిటీని త్వరలోనే ప్రకటిస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాములు,డ్రైవర్ ప్రవీణ్,ఎన్.శ్రీను,జగదీశ్వర్,ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వన్ మినట్ రూల్ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 24 :** ఇటీవలే ఎన్పీడీసీఎల్ పరిధిలో ప్రమాదాల నివారణ కోసం ఏ పనినైనా చేసేముందు వన్ మినిట్ రూల్ ని తీసుకురాగా బుధవారం వన్ మినట్ రూల్ పోస్టర్ను జగిత్యాల ఎస్ఈ సుదర్శనం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ మినట్ రూల్ ఉద్దేశ్యం విద్యుత్ ఉద్యోగులు ఏ పనినైనా మొదలు పెట్టేముందు ఆ యొక్క పరిసరాలలో విద్యుత్ సరఫరా లేదని నిర్ధారించుకున్న తర్వాతనే పనిని ప్రారంభించాలని,దానివల్ల విద్యుత్ ఉద్యోగులకు ఇటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఇటీవల వన్ మినిట్ రూల్‌ని ప్రతిపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్, ఏడీలు, ఏఈలు, విద్యుత్ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**




**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ ,జూన్ 24 :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుర్శెడ్ జిల్లా పరిషద్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు.

**ముఖ్యమైన అంశాలు:**

అన్ని ప్రాంతాల్లో అవగాహన: కరీంనగర్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు సీపీ (కమిషనర్ ఆఫ్ పోలీస్) తెలిపారు .యువతపై ప్రత్యేక దృష్టి: భవిష్యత్తు తరాలైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు పోలీసు శాఖ నిరంతరం అవసరమైన చర్యలు చేపడుతుందని సీపీ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ స్థానిక కార్పొరేటర్ రవీందర్,ఎస్సై లక్ష్మారెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన అడిషనల్ ఎస్పీ

**-మొక్కలను అందజేసి స్వాగతం పలికిన అడిషనల్ ఎస్పీ చంద్రయ్య డి.ఎస్.పి నాగేంద్ర చారి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 24 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ భక్కి వెంకటయ్యను రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య డి.ఎస్.పి నాగేంద్రచారిలు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు.అడిషనల్ ఎస్పీ చంద్రయ్యతో సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్రచారితో పాటు ఎల్లారెడ్డిపేట సిఐ ఓ వెంకటేష్,ఎల్లారెడ్డిపేట ఎస్సై 2 సయ్యద్ అబ్దుల్ రజాక్‌లున్నారు.

# భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 24 :** భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం పుప్పల్వానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సర్వే అవగాహన సదస్సుకు ఎ.డి.ఎస్.ఎల్.ఆర్. శ్రీనివాస్,మండల తహసిల్దార్ శ్రీనివాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి హైలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సర్వే చేపట్టి ఆయా బ్లాక్ లకు పన్ను విధించడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమర్ధవంతంగా చేపట్టడం జరుగుతుందని, ఒకసారి తప్పు జరిగితే సవరించడానికి సమయం పడుతుందని తెలిపారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించి హద్దులను సమగ్రంగా చేసుకోవాలని, రికార్డుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఈ క్రమంలో మోకా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.దరఖాస్తుదారులు సరైన పత్రాలతో సర్వేలో పాల్గొనాలని, అర్హులైన వారికి మాత్రమే సర్వే ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో బోగస్ ఉన్న వాటిని రద్దు చేయడం జరుగుతుందని,వివాదాలలో ఉన్న భూములను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సర్వే సమగ్రంగా జరిగినట్లయితే భవిష్యత్తులో భూమి వివాదాలకు అవకాశం లేకుండా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు,సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులలో సమయపాలన పాటించాలని సూచించారు.భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం మండలంలోని కొన్నంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించి అధికారులు,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

## అర్షం దిలీప్ కుమార్‌కు సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగంలో డాక్టరేట్

**-ఓయూ డాక్టరేట్ అందుకున్న అర్షం దిలీప్ కుమార్**




**చురకలు ప్రతినిధి, హనుమకొండ, జూన్ 24 :** ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ నుంచి అర్షం దిలీప్ కుమార్ పిహెచ్‌డి (డాక్టరేట్) సాధించారు. ఓయూ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం హెడ్ ప్రొఫెసర్ పి. విష్ణుదేవ్ పర్యవేక్షణలో ఆయన తన పరిశోధనను పూర్తి చేశారు. పరిశోధనా అంశం : "ఎంపవర్మెంట్ ఆఫ్ విడోస్ త్రూ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ ఏ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్" (సభ్యేతర సంస్థల ద్వారా వితంతువుల సాధికారత వరంగల్ జిల్లాపై ఒక అధ్యయనం) అనే అంశంపై దిలీప్ కుమార్ సమర్పించిన పరిశోధనా వ్యాసానికి గాను ఓయూ పరీక్షల విభాగం ఆయనకు డాక్టరేట్‌ను ప్రకటించింది.హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన అర్షం దిలీప్ కుమార్ ప్రస్తుతం ఢిల్లీలోని ప్రముఖ వల్లభాయ్ పటేల్ చెస్ట్ ఇన్స్టిట్యూట్ సోషల్ వర్క్ విభాగంలో ఫీల్డ్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్నారు. గ్రామానికి చెందిన యువకుడు ఉన్నత విద్యాభ్యాసంలో రాణించి డాక్టరేట్ సాధించడం పట్ల నీరుకుల్ల గ్రామస్తులు, మిత్రులు, పలువురు సామాజిక కార్యకర్తలు (సోషల్ వర్కర్లు) ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలోని ఎస్.సి. న్యాయ శాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్**




**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 24 :** జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ద్వారా 2025-26 సంవత్సరానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులు శిక్షణ భృతి, న్యాయ శాస్త్ర గ్రంథాలు, ఫర్నిచర్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 39 సంవత్సరాల లోపు న్యాయ శాస్త్ర పట్టభద్రులకు 3 సంవత్సరాల పాటు న్యాయ పరిపాలనలో శిక్షణ నిమిత్తం జిల్లాలోని లా అధికారులకు అటాచ్ చేయడం జరుగుతుందని, శిక్షణ కాలంలో నెలకు 3 వేల రూపాయల చొప్పున శిక్షణ భృతి, న్యాయ శాస్త్ర గ్రంథాలు, ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం ఒకసారి 50 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల న్యాయ శాస్త్ర పట్టభద్రులు ఆన్ లైన్ లో EPASS-https:// Telanganaepass.cgg.gov.in లో జూలై 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు బార్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండాలని, సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత వాసులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్నట్లు మీ -సేవా ద్వారా జారీ చేయబడిన ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత దరఖాస్తు, పత్రాలను సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల శాఖ కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రత్యేక అధికారి ఇలంబర్తికి స్వాగతం పలికిన కలెక్టర్ భవేశ్ మిశ్రా



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 24 :** "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" సమీక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ప్రత్యేక అధికారి ఇలంబర్తికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి గుడి సమీపంలో భారీగా ఇసుక డంపు

**-ఎలాంటి నిర్మాణం లేదు అనుతులు లేవు..ఈ డంపు ఏందీ..**

**-ఆందోళన వ్యక్తం చేస్తున్న గౌడ యాదవ రజక సంఘాల ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ శివారులోని శ్రీఎల్లమ్మ గుడి సమీపంలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనుగందుల నర్సయ్య వ్యవసాయ భూమిలో భారీగా ఇసుకను డంపు చేసింది గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తి అని తెలిసింది.దీనిపై స్థానిక సర్పంచ్ శరవిందును వివరణ కోరగా కోళ్ల ఫారం నిర్మించడానికి నోఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని నిర్మాణానికి ఇంకా అనుమతి ఇవ్వలేదని తెలిపారు.ఈ విషయంలో తాసిల్దార్ సుజాతను వివరణ కోరగా కోళ్ల ఫారం నిర్మాణం కోసం డిడి కట్టినందున ఇసుకకు అనుమతి ఇవ్వడం జరిగిందని ఆమె చెప్పారు.అక్కడ నిర్మాణం పనులు జరగడం లేదు కదా మేడం 60 ట్రాక్టర్ ట్రిప్పులకు పైగా ఇసుక డంపు చేసి ఉందని ఆమె దృష్టికి తీసుకుపోగా నిర్మాణాలు జరిగే కాడికి వెళ్లి ప్రతిదీ చూస్తామా నిర్మాణం కోసం ఆన్లైన్లో డీడీలు కడితే అవసరమున్నవారికి ఇసుక రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇసుక డంపు చేసిన వ్యక్తి పేరు చెప్పాలని అడగగా ఈరోజు తాను ఆఫీసుకు రాలేదని ఆయన పేరు నాకు తెలియదంటూ ఆమే మాట దాటవేసింది కోళ్ల ఫారం షెడ్కు గ్రామపంచాయతీ అనుమతులు లేనప్పుడు తహసిల్దార్ 60ట్రాక్టర్ ట్రిప్పులకు పైగా ప్రస్తుతం అక్కడ ఉన్న ఇసుక డంపు చేసుకోవడానికి అనుమతులు ఎందుకు ఇచ్చిందో అర్థం కావడం లేదు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు చేసుకుంటున్నాం ఐదు ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక కావాలంటే అనుమతి ఇవ్వని తహసిల్దార్ 60 ట్రిప్పులకు పైగా ఇసుక డప్పు చేసుకోవడానికి ఎలా అనుమతి ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు.కాగా దుమాల శ్రీ ఎల్లమ్మ గుడికి సంబంధించిన స్థానిక గౌడ సంఘం వారు శ్రీమల్లికార్జున స్వామి దేవాలయానికి సంబంధించిన యాదవ సంఘం వారు శ్రీ మడేలమ్మ గుడికి సంబంధించిన రజక సంఘం వారు తమకు సమీపంలో కోళ్ల ఫారం నిర్మించవద్దని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.సమీపంలో కోళ్ల ఫారం నిర్మించినట్లయితే దుర్వాసన వస్తుందని దీంతో ఆలయాల వద్దకు పండగలు చేసుకోవడానికి వనభోజనాలకు గ్రామస్తులు రాలేకపోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ పాలకవర్గం సభ్యులు ప్రజల ఇబ్బందులను గుర్తించి కోళ్లఫారానికి అనుమతి ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనట్లు తెలిసింది.

# పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 24 :** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిపై బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం, నిర్మల్ నుండి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న వివిధ కేసుల దర్యాప్తు, విచారణ పురోగతిని ఎస్పీ సమీక్షించారు. కేసులలో ప్రమేయం ఉన్న నిందితులపై చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే, కేసుల దర్యాప్తును మరింత వేగవంతం చేసి, అవసరమైన ఆధారాలను సేకరించి త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.దర్యాప్తు ప్రక్రియలో ఎటువంటి జాప్యానికి తావు ఇవ్వకుండా, ప్రతి కేసు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, కేసుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్వోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

# నూతన భవనాల ప్రారంభోత్సవం

**-ప్రారంభోత్సవంలో పాల్గొన సర్పంచ్, మండల విద్యాధికారి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలను బుధవారం గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ , మండల విద్యాధికారి కృష్ణ హరి ఉపాధ్యాయుల బృందం,వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్న విషయం తెలిసిందే. డబుల్ బెడ్ రూమ్ ల వద్ద రెండు సంవత్సరాల క్రితం నూతనంగా భవనాలు నిర్మించడం జరిగింది. ఇట్టి భవనాల ప్రారంభానికి కృషిచేసిన ఉపాధ్యాయులు తాళ్ల తిరుపతి, ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ కృషి చేయడంతో వారికి సహాయకరించిన ఎంఈఓ కృష్ణారి పై అధికారులతో సంభాషించి భవనాల ప్రారంభోత్సవానికి ఎంతగానో కృషి చేశారన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ... అదనంగా గదులు నిర్మించుకోవడానికి కృషి చేస్తానని, పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందే విధంగా కృషి చేస్తానని, పిల్లలకు మరియు ఉపాధ్యాయ బృందానికి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రతి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని, ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థినిలు అత్యధిక మార్కులతో పాస్ అవ్వడంలో ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని, అంగన్వాడిలో కూడా ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తన వంతు కృషి చేస్తానని ప్రైమరీ స్కూల్లో మూడు లక్షల రూపాయలతో డిజిటల్ విద్యను అందించడానికి డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మంకీ రెస్క్యూ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి,నిర్మల్,జూన్,24 :** నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం సారంగాపూర్ మండలంచించోలి (బి) గ్రామ గ్రామంలోని గండిరామన్న హరితవనంలో గల మంకీ రెస్క్యూ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోతుల పట్టివేతకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పట్టుకున్న కోతులు, పునరావాసం, అందుబాటులో ఉన్న మంకీ క్యాచర్స్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి, పి.ఎం.పి సంఘాన్ని బలోపేతం చేయాలి

**-జిల్లా అధ్యక్షులు నరసింహ రాజు సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 24 :** కరీంనగర్ జిల్లా ఆర్.ఎం.పి.. పి.ఎం.పి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బీజేపీ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు నీ స్థానిక మండల నాయకులు కలిసి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు.శుభాకాంక్షలు తెలియజేశారు.సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ వైద్యుల సమస్యల పరిష్కారానికి నరసింహ రాజు కృషి చేయాలని ఆకాంక్షించారు. వీరి వెంట బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, మండలం ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్, ముత్యాల రవీందర్, గొడుగు వినోద్,మడికొండ వెంకన్న,మల్లేష్ కార్యకర్తలు ఉన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 24 :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా చేయాలని తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకం వద్దు...పర్యావరణం ముద్దు

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 24 :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల, యాజమాన్యం, సిబ్బంది పిలుపునిచ్చారు. జగిత్యాలలోని నేత్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు, యాజమాన్యం, సిబ్బంది కలిసి బుధవారం ప్లాస్టిక్ వాడకం వద్దు పర్యావరణం మనకు ముఖ్యం" అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయని వారు తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల సూచించారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో వస్త్ర, జూట్ బ్యాగులను ఉపయోగించాలని డా.హర్షిణి పెనాల ప్రజలను కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, చిన్న చిన్న మార్పుల ద్వారా పెద్ద ఫలితాలను సాధించవచ్చని డా.హర్షిణి పెనాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం సంపత్ కుమార్, సుబాన్, వంశీ, సిబ్బంది అలేఖ్య, ప్రణీత, మనోజ, నరేందర్ పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషన్ ప్రారంభోత్సవంలో ఏఎంసీ చైర్మన్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 24 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో లహరి ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషన్ ప్రారంభ మహోత్సవ కార్యక్రమంలో బుధవారం ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సబీరా బేగం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యలు మాట్లాడుతూ ఫ్లెక్సీ ప్రింటింగ్ కరీంనగర్ సిద్దిపేట సిరిసిల్ల కామారెడ్డి నగరాలలో గతంలో ఉండేవని దీనివల్ల పలువురు ఇబ్బందులకు గురి అయ్యేవారని ఖర్చులతో కూడుకున్న ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషన్ ను మన మండల కేంద్రంలో అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకుడు శివ ను వారు అభినందించారు.ప్రతి శుభకార్యాలకు వివిధ పార్టీల



నాయకులు ప్రతి ఒక్కరూ ఫ్లెక్సీలను వాడుతున్నందున మంచి కలర్ ఫుల్ గా అందమైన డిజైన్లలో అందజేసి వ్యాపారాన్ని పెంచుకోని ఆర్థికంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు, ఈ ప్రారంభోత్సవ మహోత్సవంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య , సింగల్ విండో అధ్యక్షులు కిష్టారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, ఏ జి పి పసుల కృష్ణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, నంది కిషన్, కదిరే శ్రీనివాస్ గౌడ్ లాల్ మొహమ్మద్, ఎడ్ల రాజకుమార్ గుర్రాల రాజురెడ్డి, వెంకట నరసింహారెడ్డి ఉప సర్పంచ్ కోర్రి అనిల్, ప్రమోద్, శివ, గణేష్. పుణ్యానాయక్ జర్నలిస్టులు పెంటం శ్రీనివాస్ చామంతుల అనిల్ కుమార్ రవికాంత్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాలో ఆరో స్థానంలో




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 24 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్స్ లో ఆరో స్థానంలో ఉంది. ఉమ్మడి జిల్లాలో 51 జూనియర్ కళాశాలలు ఉండగా ఇందులో నూతన 153అడ్మిషన్లు చేర్చుకోవడంలో ఆరో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో కరీంనగర్ గౌట్ జూనియర్ కాలేజ్ 423, రెండో స్థానంలో జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల 357 అడ్మిషన్లు, అలాగే జగిత్యాల బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల 281 అడ్మిషన్లు, అలాగే కరీంనగర్ బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 215 అడ్మిషన్లు, అలాగే కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 153 నూతనంగా వచ్చాయి. పెద్దపల్లి జిల్లాలో రెండవ స్థానంలో గర్ల్స్ కాలేజ్ గోదావరిఖని రెండవ స్థానంలో ఉంది. పెద్దపల్లి జిల్లాలో కోల్ బెల్ట్ ప్రాంతమైన కమాన్ పూర్ గుండారం కళాశాల ఇప్పటికే 153 అడ్మిషన్ రావడం జరిగిందని ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ తెలిపారు.

# బెల్లంపల్లిలో అడవి పంది మాంసం లభ్యం



## -వేటాడిన ఐదుగురిపై కేసు

**చురకలు ప్రతినిధి,మంచిర్యాల, జూన్ 24 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తి ఓవర్ బ్రిడ్జి కింద అడవి పంది నీ వేటాడి చంపినట్లు మంగళవారం పక్క సమాచారంతో వెళ్ళగా కన్నాల బస్తీకి చెందిన శ్రీరాముల సమ్మయ్య అడవి పంది మాంసంతో పట్టుబడినట్లు బెల్లంపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పూర్ణ చందర్ తెలిపారు. అతని రేంజ్ కార్యాలయం తీసుకెల్లి విచారించగా తనతో పాటు బెల్లంపల్లి పట్టణానికి చెందిన శ్రీరాముల రమేష్, చిలుగిరి వెంకటి (లంబడి తండా), సుల్తాన్ నవీన్, పల్లంకొండ రామ్ చరణ్ లు కలిసి రెండు అడవి పందులను వేటాడి చంపినట్లు అంగీకరించారని తెలిపారు. బుధవారం ఈ సంఘటనలో పాల్గొన్న మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుల వద్ద నుండి రెండు అడవి పందుల మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు విచారణలో డీ ఆర్ వో రాంబాబు, ఎస్ బి ఓ లు రాజేష్, గోపికృష్ణలు పాల్గొన్నట్లు చెప్పారు.

# లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న ఏడు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై కేసులు నమోదు

## -సీపీ గౌస్ ఆలం



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ ,జూన్ 24 :** ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా పి ఎస్ ఏ ఆర్ ఎ (యాక్ట్ -2005) నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన తర్వాతే కార్యకలాపాలు నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో లైసెన్స్ లేకుండా ప్రైవేట్ సెక్యూరిటీ సేవలు అందిస్తున్న 7 సెక్యూరిటీ ఏజెన్సీలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు పి ఎస్ ఏ అర్ ఏ. చట్టం ప్రకారం అనుమతి లేకుండా సెక్యూరిటీ ఏజెన్సీలను నిర్వహించడం నేరమని పేర్కొన్నారు.గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్-1 టౌన్, కరీంనగర్-2 టౌన్,చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధుల్లో పనిచేస్తున్న ఆయా ఏజెన్సీలపై పి ఎస్ ఏ ఆర్ ఎ యాక్ట్ -2005 సెక్షన్ 20, 22 మరియు బి ఎన్ ఎస్ సెక్షన్ 318(4) కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఏజెన్సీల ద్వారా దాదాపు 146 మంది సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల యజమానులు చట్టబద్ధమైన అనుమతులు, లైసెన్సులు పొందిన తర్వాతే కార్యకలాపాలు కొనసాగించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# మిఠాయి దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 24 :** నిర్మల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత పట్టణంలోని మిఠాయి దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ దాడులలో పలు దుకాణాలలో గడువు తీరిన మిఠాయిలు, చాక్లెట్లు, లేబుళ్లు లేని ఆహార పదార్థాలను గుర్తించారు.ఆయా మిఠాయి దుకాణాలపై తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.దుకాణదారులంతా ఆహార పదార్థాలకు సంబంధించి లేబుళ్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు.ఆహార పదార్థాల గడువు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ,గడువు తీరిన ఆహార పదార్థాలను దుకాణాల నుంచి తొలగించాలని తెలిపారు.

# మాజీ ఎంపీపీకి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 24 :** కమాన్‌పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.కమన్‌పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతీ గత నాలుగు నెలలుగా కుటుంబ సభ్యులతో విదేశాలకు వెళ్లి మంగళవారం స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిసి యోగ క్షేమాలు మాట్లాడిన అనంతరం ఘనంగా సత్కారించడం జరిగింది.సన్మానించిన వారిలో నాయకులు మాజీ ఎంపీటీసీలు పిల్లి చంద్రశేఖర్ కోలేటి శేఖర్,పెన్ రెడ్డి కిషన్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి మల్యాల తిరుపతి మత్స్యచైర్మన్ గడప కృష్ణమూర్తిమాజీ మండల అధ్యక్షులు భూపెల్లి రాజయ్య ఏఎంసి డైరెక్టర్ దాసరి గట్టయ్య గౌడ సంఘము అధ్యక్షులు నవునూరి నర్సయ్య తెలంగాణా అంబేద్కర్ సంఘము రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుక్క చంద్రమౌళి పాల్గొన్నారు.